డైనమిక్
# జనం వాయిస్
RNI NO: TGTEL/26/A0383
తెలుగు దినపత్రిక
తెలంగాణ జిల్లాలు
శనివారం 23-05-2026

# రైల్వే స్టేషన్లలో 24 గంటల
# పోలీస్ నిఘా

**అంతర్రాష్ట్ర దొంగలపై వరంగల్ పోలీసుల ప్రత్యేక చర్యలు.**
**వరంగల్, కాజీపేట స్టేషన్లలో ప్రత్యేక బృందాలు.**
**ఫేస్ రికగ్నిషన్‌తో నేరగాళ్ల గుర్తింపు.**



**జనం వాయిస్, వరంగల్, మే 22:**
వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో అంతర్రాష్ట్ర దొంగల కార్యకలాపాలు పెరుగుతున్న నేపథ్యంలో వరంగల్ పోలీస్ కమిషనరేట్ ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసింది. ముఖ్యంగా ఉత్తర భారతదేశానికి చెందిన నేరగాళ్లు రైలు మార్గాల ద్వారా వరంగల్, కాజీపేట ప్రాంతాలకు చేరుకుని ఇండ్ల చోరీలు, చైన్ స్నాచింగ్ ఘటనలకు పాల్పడుతున్నట్లు పోలీసుల దర్యాప్తులో తేలింది. ఈ నేపథ్యంలో రైల్వే స్టేషన్లలో 24 గంటలపాటు ప్రత్యేక పోలీస్ నిఘా కొనసాగుతోంది. దేశంలోని పలు రాష్ట్రాలను కలుపుతూ కేంద్ర బిందువులుగా మారిన వరంగల్, కాజీపేట రైల్వే

- మిగతా 2 లో ...

# హైదరాబాద్ అభివృద్ధిపై సమీక్ష సమావేశం

**ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక సమావేశం నిర్వహణ.**
**మౌలిక వసతుల అభివృద్ధిపై చర్చ.**
**పెండింగ్ పనులు త్వరగా పూర్తిచేయాలని ఆదేశాలు.**




**జనం వాయిస్, హైదరాబాద్, మే 22:**
బంజారాహిల్స్‌లోని సంత్ సేవాలాల్ భవన్లో నిర్వహించిన "ప్రజా పాలన – ప్రగతి ప్రణాళిక" హైదరాబాద్ జిల్లా స్థాయి సమావేశంలో పలువురు ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు. సమావేశంలో ఎమ్మెల్యేలు దానం నాగేందర్, నవీన్ యాదవ్, ఎమ్మెల్సీ బల్మూర్ వెంకట్తో కలిసి అధికారులు, ప్రజాప్రతినిధులు నగర అభివృద్ధిపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా హైదరాబాద్ నగర సమగ్ర అభివృద్ధికి సంబంధించిన పలు అంశాలపై సుదీర్ఘంగా చర్చించారు. ప్రజలకు మెరుగైన మౌలిక వసతులు అందించేందుకు చేపడుతున్న అభివృద్ధి పనుల పురోగతిని అధికారులు వివరించారు. ముఖ్యంగా రహదారులు, డ్రైనేజీ, తాగునీటి సరఫరా, పారిశుధ్యం, ట్రాఫిక్ నియంత్రణ వంటి సమస్యలపై ప్రత్యేక దృష్టి సారించినట్లు

- మిగతా 2 లో ...

# జనగామలో భారీ అగ్నిప్రమాదం

**ట్రాన్స్‌ఫార్మర్ నుంచి ఎగిసిన మంటలు.**
**పొలాల్లో దగ్ధమైన వ్యవసాయ పరికరాలు.**
**రూ.10 లక్షల ఆస్తి నష్టం అంచనా.**



**జనం వాయిస్, జనగామ, మే 22:**
జనగామ జిల్లా చిల్పూర్ మండలం నష్కల్ గ్రామంలో భారీ అగ్నిప్రమాదం సంభవించింది. ట్రాన్స్‌ఫార్మర్ నుంచి ఎగిసిన నిప్పురవ్వలు



సమీపంలోని పంట పొలాలపై పడటంతో ఒక్కసారిగా మంటలు చెలరేగాయి. మండుతున్న ఎండలు, వడగాలుల తీవ్రత కారణంగా మంటలు వేగంగా వ్యాపించి గ్రామస్తులను భయాందోళనకు గురిచేశాయి. స్థానికుల సమాచారం ప్రకారం మధ్యాహ్న సమయంలో ట్రాన్స్‌ఫార్మర్ వద్ద నుంచి నిప్పురవ్వలు ఎగిసిపడ్డాయి. ఆ సమయంలో పొలాల్లో ఎండిపోయిన గడ్డి, పంట అవశేషాలు ఉండటంతో మంటలు ఒక్కసారిగా వ్యాపించాయి. కొద్ది నిమిషాల్లోనే అగ్నిజ్వాలలు పెద్ద ఎత్తున వ్యాపించి సమీప వ్యవసాయ భూములను చుట్టుముట్టాయి. మంటల కారణంగా వ్యవసాయ మోటార్లు, పైపులు, స్టార్టర్లు పూర్తిగా దగ్ధమయ్యాయి. అలాగే గడ్డివాములు కూడా మంటల్లో కాలిపోయాయి. రైతులు తీవ్రంగా శ్రమించి సేకరించిన పశుగ్రాసం అగ్నికి ఆహుతి కావడంతో బాధితులు ఆవేదన వ్యక్తం

- మిగతా 2 లో ...



# మత్తు పదార్థాలు, బాల్యవివాహాల నిర్మూలనకు సమిష్టి కృషి అవసరం

## కలెక్టర్ స్నేహ శబరిష్

**మహబూబాబాద్ / జనం వాయిస్:**
ప్రజలకు చేరువగా పారదర్శక పాలన అందించేందుకు రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణ కార్యక్రమంలో భాగంగా శుక్రవారం మహబూబాబాద్ జిల్లా కేంద్రంలోని పీఎస్ఆర్ కన్వెన్షన్ హాలులో జిల్లా స్థాయి ప్రజాపాలన సమావేశం ఘనంగా నిర్వహించారు. ఇన్‌చార్జి అదనపు కలెక్టర్ స్థానిక సంస్థల అధ్యక్షతన జరిగిన ఈ సమావేశానికి జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ స్నేహ శబరిష్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. తెలంగాణ రాష్ట్ర గీతం "జయ జయహే తెలంగాణ" ఆలాపనతో పాటు వ ం ం ఖ్య వ ం ం (తి

- మిగతా 2 లో ...

# రైల్వే స్టేషన్లలో 24 గంటల పోలీస్ నిఘా

- మొదటి పేజీ తరువాయి ...

స్టేషన్లను నేరగాళ్ళు ప్రధాన మార్గాలుగా ఉపయోగిస్తున్నట్లు పోలీసులు గుర్తించారు. చోరీలకు పాల్పడిన అనంతరం అదే రైలు మార్గం ద్వారా తమ స్వస్థలాలకు తిరిగి వెళ్లిపోతున్నట్లు వెల్లడించారు. ఈ తరహా నేరాలను అరికట్టేందుకు వరంగల్ పోలీస్ కమిషనర్ సన్‌ప్రీత్ సింగ్ ప్రత్యేక ప్రణాళిక రూపొందించారు. ఈ ప్రణాళికలో భాగంగా క్రైమ్స్ అదనపు డీసీపీ బాలస్వామి, సీసీఎస్ ఏసీపీ సదయ్య ఆధ్వర్యంలో నాలుగు ప్రత్యేక పోలీస్ బృందాలను ఏర్పాటు చేశారు. రెండు బృందాలు చొప్పున వరంగల్, కాజీపేట రైల్వే స్టేషన్లలో విధులు నిర్వహిస్తున్నాయి. ప్రభుత్వ రైల్వే పోలీసులు, రైల్వే ప్రొటెక్షన్ ఫోర్స్ సహకారంతో ఈ బృందాలు నిరంతరం తనిఖీలు చేపడుతున్నాయి. ప్రత్యేక బృందాలు రైళ్లలో ప్రయాణిస్తున్న అనుమానితులను గుర్తించి వారి సామగ్రిని క్షుణ్ణంగా తనిఖీ చేస్తున్నాయి. వారి పూర్తి వివరాలు సేకరించి వ్రేలిముద్రలు, ముఖచిత్రాలను ఫేస్ రికగ్నిషన్ సాంకేతికత ద్వారా పరిశీలిస్తున్నాయి. దేశవ్యాప్తంగా ఉన్న నేరస్థుల డేటాబేస్‌తో ఈ వివరాలను అనుసంధానం చేసి అనుమానితులపై సమాచారం సేకరిస్తున్నారు. తనిఖీల్లో గతంలో నేరాలకు పాల్పడిన వ్యక్తుల వివరాలు గుర్తించిన వెంటనే పోలీసులు అప్రమత్తమై వారిని అదుపులోకి తీసుకుని పోలీస్ స్టేషన్‌కు తరలిస్తున్నారు. తనిఖీల సమయంలో అనుమానితుల పూర్తి వివరాలను రికార్డుల రూపంలో భద్రపరుస్తున్నారు. ప్రతి బృందంలో నలుగురు సభ్యులు షిఫ్ట్‌ల వారీగా విధులు నిర్వహిస్తూ నిరంతరం పర్యవేక్షణ కొనసాగిస్తున్నారు. అంతర్‌రాష్ట్ర దొంగల కదలికలను ముందుగానే గుర్తించి నేరాలను అరికట్టడమే ఈ ప్రత్యేక చర్యల ప్రధాన ఉద్దేశమని పోలీసులు తెలిపారు. ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగిస్తూ నేరగాళ్లపై కఠిన చర్యలు తీసుకుంటున్నామని పేర్కొన్నారు. ప్రజలు అప్రమత్తంగా ఉండి అనుమానాస్పద వ్యక్తులపై వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని విజ్ఞప్తి చేశారు.

# జనగామలో భారీ అగ్నిప్రమాదం

- మొదటి పేజీ తరువాయి ...

చేస్తున్నారు. మంటలను అదుపు చేసేందుకు గ్రామస్తులు తీవ్రంగా ప్రయత్నించినప్పటికీ వేగంగా వ్యాపించిన మంటల కారణంగా పెద్ద నష్టం జరిగింది. సమాచారం అందుకున్న అగ్నిమాపక సిబ్బంది ఘటనాస్థలికి చేరుకుని మంటలను అదుపులోకి తీసుకువచ్చారు. స్థానికులు, అధికారులు కలిసి సహాయక చర్యలు చేపట్టారు. అగ్నిప్రమాదం మరింత విస్తరించకుండా అప్రమత్తంగా వ్యవహరించడంతో సమీప ఇళ్లకు ప్రమాదం తప్పినట్లు అధికారులు తెలిపారు. ఈ ప్రమాదంలో సుమారు రూ.10 లక్షల వరకు ఆస్తి నష్టం జరిగినట్లు ప్రాథమిక అంచనాలు వెల్లడిస్తున్నాయి. పంట పొలాల్లో ఉన్న వ్యవసాయ పరికరాలు, మోటార్లు, పైపులు కాలిపోవడంతో రైతులు తీవ్ర నష్టపోయారు. ప్రభుత్వం తక్షణమే నష్టపరిహారం అందించాలని బాధిత రైతులు కోరుతున్నారు. వేసవి కాలంలో ట్రాన్స్‌ఫార్మర్ల వద్ద భద్రతా చర్యలు మరింత కట్టుదిట్టం చేయాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు. విద్యుత్ శాఖ అధికారులు కూడా ఘటనపై విచారణ చేపట్టినట్లు సమాచారం. భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు జరగకుండా జాగ్రత్తలు తీసుకుంటామని అధికారులు తెలిపారు.

# హైదరాబాద్ అభివృద్ధిపై సమీక్ష సమావేశం

తెలిపారు. పెండింగ్‌లో ఉన్న అభివృద్ధి పనులను వేగంగా పూర్తి చేయాలని అధికారులకు స్పష్టమైన ఆదేశాలు ఇచ్చినట్లు సమావేశంలో వెల్లడించారు. నగర ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి శాఖల మధ్య సమన్వయం పెంచాలని సూచించారు. ప్రజలకు ఇబ్బందులు కలగకుండా అభివృద్ధి కార్యక్రమాలను త్వరితగతిన పూర్తి చేయాలని నేతలు కోరారు. ప్రజా పాలనలో పారదర్శకత, వేగవంతమైన సేవలు అందించడం ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని సమావేశంలో పేర్కొన్నారు. నగరంలో పెరుగుతున్న జనాభాకు అనుగుణంగా మౌలిక సదుపాయాలను విస్తరించాల్సిన అవసరం ఉందని అభిప్రాయపడ్డారు. అభివృద్ధి పనుల్లో నాణ్యత ప్రమాణాలు కచ్చితంగా పాటించాలని అధికారులను ఆదేశించారు. హైదరాబాద్‌ను దేశంలోనే అత్యుత్తమ నగరంగా తీర్చిదిద్దేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని ప్రజాప్రతినిధులు తెలిపారు. నగర అభివృద్ధిలో ప్రజల భాగస్వామ్యం కూడా అవసరమని పేర్కొన్నారు. ప్రజల నుంచి వచ్చే ఫిర్యాదులను వేగంగా పరిష్కరించేలా ప్రత్యేక చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ సమావేశంలో వివిధ శాఖల ఉన్నతాధికారులు, స్థానిక ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు పాల్గొన్నారు. ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం నిరంతరం పనిచేస్తోందని తెలిపారు. "ప్రజా పాలన – ప్రగతి ప్రణాళిక" కార్యక్రమం ద్వారా అభివృద్ధి పనులపై క్రమం తప్పకుండా సమీక్షలు కొనసాగిస్తామని వెల్లడించారు.

# మత్తు పదార్థాలు, బాల్యవివాహాల నిర్మూలనకు సమిష్టి కృషి అవసరం

- మొదటి పేజీ తరువాయి ...



సందేశం చదివి వినిపించి కార్యక్రమాన్ని ప్రారంభించారు. సభా ప్రాంగణంలో రెండు పడకల గదుల ఇండ్లు, ఆయిల్ పామ్, వ్యవసాయం, వైద్య ఆరోగ్యం, ఇండియన్ రెడ్ క్రాస్, చేనేత వస్త్రాలు తదితర శాఖల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన స్టాల్స్ ఆకట్టుకున్నాయి. ఈ సందర్భంగా కలెక్టర్ స్నేహ శబరిష్ మాట్లాడుతూ ప్రజా అభిప్రాయాలకు అనుగుణంగా సామాజిక న్యాయం, ఆర్థిక సాధికారత లక్ష్యంగా జిల్లా యంత్రాంగం పూర్తిస్థాయిలో సేవలు అందిస్తోందన్నారు. ప్రజాపాలన కార్యక్రమంలో భాగంగా వచ్చిన పెన్షన్ దరఖాస్తులన్నింటినీ డిజిటలైజ్ చేసి సిద్ధంగా ఉంచామని, ప్రభుత్వ ఆదేశాలు రాగానే మంజూరు ప్రక్రియ చేపడతామని తెలిపారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పురోగతిలో రాష్ట్రంలో మహబూబాబాద్ జిల్లా ఆరో స్థానంలో నిలిచిందని, మిగిలిన లక్ష్యాలను త్వరితగతిన పూర్తి చేస్తామని పేర్కొన్నారు. రాష్ట్ర స్థాయి పదో తరగతి ఫలితాల్లో జిల్లా ఐదో స్థానంలో నిలవడం గర్వకారణమన్నారు. ఇంటర్మీడియట్, వృత్తి విద్యా కోర్సులపై ప్రత్యేక దృష్టి సారిస్తామని తెలిపారు. స్వీయ గణన, ఇండ్ల గణన సర్వేలు ప్రణాళికాబద్ధంగా కొనసాగుతున్నాయని, ప్రజలు బాధ్యతాయుతంగా వివరాలు అందించాలని కోరారు. ఎస్ఐఆర్ మ్యాపింగ్ వేగంగా జరుగుతోందన్నారు. రైతులకు పంట మార్పిడి విధానం, సేంద్రీయ వ్యవసాయం, పామ్ ఆయిల్, సెరికల్చర్, హార్టికల్చర్ వంటి వాణిజ్య పంటలపై అవగాహన కల్పించాలని అధికారులను ఆదేశించారు. యూరియా అధిక వినియోగంతో భూమి సారవంతం కోల్పోతుందని, నానో యూరియా, సేంద్రియ ఎరువుల వినియోగాన్ని ప్రోత్సహించాలని సూచించారు. జిల్లాలో గంజాయి, డ్రగ్స్ వంటి మత్తు పదార్థాల నిర్మూలనకు ప్రత్యేక బృందాలు పనిచేస్తున్నాయని, అమ్మకాలు మరియు నిల్వలపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. బాల్య వివాహాల నివారణకు ప్రత్యేక నిఘా ఏర్పాటు చేశామని, నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తప్పవని స్పష్టం చేశారు. ఆడపిల్లలకు ఉన్నత విద్య అందిస్తే కుటుంబ ఆర్థికాభివృద్ధికి దోహదపడుతుందని, వారికి ఆర్థిక స్వేచ్ఛ కల్పించాలని పిలుపునిచ్చారు. జిల్లాలో నిరుద్యోగ యువతకు స్కిల్ డెవలప్మెంట్ ద్వారా శిక్షణ ఇచ్చి ఉపాధి కల్పించేందుకు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ఇప్పటికే సుమారు ఆరు వేల మంది నిరుద్యోగులు ఉపాధి కల్పన కార్యాలయంలో నమోదు చేసుకున్నట్లు వెల్లడించారు. డీఆర్‌డీఏ ఆధ్వర్యంలో 562 కోట్ల 11 లక్షల రూపాయలు, మెప్మా ఆధ్వర్యంలో 97 కోట్ల 33 లక్షల రూపాయల వడ్డీ లేని రుణాలను స్వయం సహాయక బృందాలకు మంజూరు చేసినట్లు తెలిపారు. మొత్తం 7540 స్వయం సహాయక బృందాలకు రుణాల చెక్కులు పంపిణీ చేసినట్లు చెప్పారు. రైతు భరోసా, ఇందిరమ్మ ఇండ్లు, మహాలక్ష్మి, గృహజ్యోతి, చేయూత, కల్యాణ లక్ష్మి/షాదీ ముబారక్, వడ్డీ లేని రుణాలు, ఇందిరమ్మ చీరలు, రేషన్ కార్డులు తదితర ఆరు గ్యారంటీ పథకాల అమలుతో పాటు అల్పాహార పథకం, జీవితం బీమా, ఇంటర్ వరకు మధ్యాహ్న భోజన పథకం విస్తరణ, దివ్యాంగ విద్యార్థులకు మోటార్ వాహనాల పంపిణీ వంటి కార్యక్రమాలను సమర్థవంతంగా అమలు చేస్తున్నట్లు వివరించారు. ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల యాక్షన్ ప్లాన్‌లో భాగంగా పరిశుభ్రత, ఆరోగ్య అవగాహన, రోడ్డు భద్రత, సంక్షేమ పథకాల ప్రచారం, మత్తు పదార్థాల నిర్మూలన, బాల్యవివాహాల నివారణ, రైతు సంక్షేమ వారోత్సవాలు, విద్యా వారోత్సవాలు విజయవంతంగా నిర్వహించినట్లు తెలిపారు. ప్రస్తుతం యువత క్రీడోత్సవాలు కొనసాగుతున్నాయని, త్వరలో మహిళల పొదుపు అవగాహన కార్యక్రమాలు, వన మహోత్సవం నిర్వహించనున్నట్లు వెల్లడించారు. జిల్లా అన్ని రంగాల్లో ముందంజలో నిలవడానికి అధికారులు, ప్రజలు సమిష్టిగా కృషి చేయాలని కలెక్టర్ పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ రెవెన్యూ కె.అనిల్ కుమార్, (ఇన్చార్జి) అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు పిడి హౌసింగ్ జెడ్పి సీఈవో పురుషోత్తం, మహబూబాబాద్, తొర్రూరు రెవెన్యూ డివిజనల్ అధికారులు క్రిష్ణవేణి, గణేష్, డీఎస్పీ తిరుపతిరావు, డిఆర్డిఓ ప్రాజెక్ట్ డైరెక్టర్ మధుసూదన రాజు, మహబూబాబాద్, డోర్నకల్, కేసముద్రం, మరిపెడ మున్సిపల్ చైర్పర్సన్లు, జిల్లాలోని అన్ని విభాగాల అధికారులు, స్వయం సహాయక బృందాలు, జిల్లాలోని అందరూ ఎంపీడీవోలు, తహసిల్దార్లు తదితరులు పాల్గొన్నారు.

# బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తలే పార్టీకి అసలైన బలం

**జనం వాయిస్, పాలకుర్తి మే 22:** శుక్రవారం పాలకుర్తి మండల కేంద్రంలోని శ్రీ సోమేశ్వర ఫంక్షన్ హాల్ ఆవరణలో బీఆర్ఎస్ పార్టీ ముఖ్య కార్యకర్తల క్లస్టర్ ఇంచార్జీలు గ్రామ ఇంచార్జ్ లతో సమీక్షా సమావేశం నిర్వహించగా కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రాష్ట్ర మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు పాల్గొని వారు మాట్లాడుతూ త్వరలో జరగబోయే ఎస్ ఐ ఆర్ ప్రక్రియలో కీలకంగా ఉండాలని దొంగఓట్ల ను ఎరివెయ్యాలని తెలిపారు. బీఆర్ఎస్ పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని ఈసారి పూర్తిస్థాయిలో డిజిటల్ విధానంలో విజయవంతం చేయడమే లక్ష్యంగా పార్టీ ముఖ్య నాయకులు గ్రామ పార్టీ ఇంచార్జిలతో కీలక సమీక్షా సమావేశం ఉద్దేశం అన్నారు. బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తలే పార్టీకి అసలైన బలం ప్రతి గ్రామంలో గులాబీ జెండా



రెపరెపలాడాలంటే ప్రతి కార్యకర్త సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని సవాల్‌గా తీసుకుని విజయవంతం చేయాలి అని కోరారు. ప్రతి గ్రామంలో పార్టీ నిర్మాణాన్ని మరింత బలోపేతం చేసి ప్రతి ఇంటికి ప్రతి కార్యకర్తకు బీఆర్ఎస్ సభ్యత్వం చేరేలా పార్టీ శ్రేణులు కృషి చేయాలని సూచించారు. కార్యక్రమంలో నియోజకవర్గ పార్టీ సభ్యత్వ నమోదు ఇంచార్జి మారపెల్లి సుధీర్ కుమార్ పాలకుర్తి మండల ముఖ్య నాయకులు గ్రామ ఇంచార్జి లు తదితరులు పాల్గొన్నారు.

# నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న విద్యుత్ శాఖ అధికారులపై చర్యలు తీసుకోవాలి.

## బాధిత రైతు రాజమౌళిని ప్రభుత్వం ఆదుకోవాలి.

**జనం వాయిస్ చిగురుమామిడి, మే..22** చిగురుమామిడి మండలంలోని ఇందుర్తి గ్రామంలోని నల్లల బావి సమీపంలో బుర్ర శ్రీను అనే రైతు పొలం వద్ద లూజ్ వైర్లతో ప్రతి సంవత్సరం ప్రమాదాలు జరుగుతున్నయని పలుమార్లు రైతులు విద్యుత్ శాఖ అధికారులు చెప్పిన పట్టించుకోవడంలేదని,వారి నిర్లక్ష్యం మూలంగా రైతులు తీవ్రంగా నష్టపోతున్నారని, విద్యుత్ శాఖ అధికారులపై కఠిన చర్యలు తీసుకోవాలని రైతులు డిమాండ్ చేస్తున్నారు.ఇందుర్తి గ్రామానికి చెందిన నర్సింగోజు రాజమౌళి పశువుల పాక వద్ద జరిగిన షార్ట్ సర్క్యూట్ ప్రమాదంలో లక్ష ఇరవై వేల రూపాయల విలువచేసే చుడి గేదె తీవ్ర గాయాలతో ప్రాణాపాయ స్థితిలో కొట్టుమిట్టాడుతుందని బాధిత రైతును ప్రభుత్వం అన్ని రకాలుగా ఆదుకోవాలని తోటి రైతులు కూన పెద్దన్న,బుర్ర శ్రీనివాస్,బందెల



శ్రీనివాస్,సంధవేని మల్లయ్య తదితరులు ప్రభుత్వాన్ని కోరుతున్నారు. ప్రమాదంలో అక్కడ ఉన్న దాదాపు 500గడ్డి కట్టలు కాలిపోయాయని,గతంలో మోటర్లు పైపులు కూడా కాలిపోయిన సంఘటన ఉన్నాయని రైతులు చెప్పారు. గేదె 80శాతం పూర్తిగా మంటల్లో కాలిపోయిందని కోరారు.వెంటనే విద్యుత్ శాఖ ఉన్నత అధికారులు స్పందించి లూజ్ వైర్లను సరి చేయించి రైతుకు న్యాయం చేయాలని వారు డిమాండ్ చేస్తున్నారు.

# వరి కొనుగోళ్లు వెంటనే ప్రారంభించాలి

## రైతులను ఆదుకోవాలని బీజేపీ నాయకుల డిమాండ్.

**మేడ్చల్, మే 22(జనం వాయిస్):** మేడ్చల్ పరిధిలో రైతులు పండించిన వరి ధాన్యాన్ని ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల ద్వారా వెంటనే కొనుగోలు చేసి, రైతులకు పూర్తి మద్దతు ధర చెల్లించాలని బీజేపీ నాయకులు డిమాండ్ చేశారు. ఈ మేరకు తహశీల్దార్‌కు వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా మేడ్చల్ బీజేపీ అధ్యక్షురాలు జల్లి శైలజ హరినాథ్ మాట్లాడుతూ, రైతులు ఎంతో కష్టపడి పండించిన ధాన్యం చేతికి వచ్చి రోజులు గడుస్తున్నా రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం కొనుగోలు కేంద్రాలను పూర్తిస్థాయిలో నిర్వహించకపోవడం దురదృష్టకరమన్నారు. ధాన్యం కొనుగోలులో జరుగుతున్న ఆలస్యం వల్ల రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. మేడ్చల్ రూరల్ జిల్లా బీజేపీ ఉపాధ్యక్షులు గౌరారం జగన్ గౌడ్ మాట్లాడుతూ అకాల వర్షాలు కురిస్తే ధాన్యం తడిసి మొలకలు వచ్చే ప్రమాదం ఉందని, దీంతో రైతులు భారీ నష్టాలు చవిచూడాల్సి వస్తోందన్నారు. ప్రభుత్వ నిర్లక్ష్యం కారణంగా రైతులు దళారుల చేతుల్లో మోసపోతున్నారని విమర్శించారు. ఎల్లంపేట మున్సిపాలిటీ బీజేపీ అధ్యక్షులు శ్రీశైలం యాదవ్ మాట్లాడుతూ, కొనుగోలు కేంద్రాల వద్ద గన్ని సంచుల కొరత, రవాణా సౌకర్యాల లేమి, తూకాలలో అవకతవకలు కొనసాగుతున్నాయని ఆరోపించారు. రైతులకు ఎలాంటి తరుగు లేకుండా పూర్తి మద్దతు ధర చెల్లించి, కొనుగోలు చేసిన ధాన్యానికి సంబంధించిన డబ్బులను వెంటనే రైతుల ఖాతాల్లో జమ చేయాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం వెంటనే



స్పందించి రైతుల నుండి వడ్లు కొనుగోలు చేయని పక్షంలో భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో రైతుల పక్షాన తీవ్ర ఆందోళనలు, ధర్నాలు చేపడతామని నాయకులు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్ రూరల్ జిల్లా బీజేపీ కిసాన్ మోర్చా నాయకులు చీర్ల సత్యనారాయణ, మేడ్చల్ మున్సిపాలిటీ బీజేపీ ప్రధాన కార్యదర్శులు జకట ప్రేమ్ దాసు, కానుకంటి వంశీ విజయ్ వంజరి, ఎల్లంపేట మున్సిపాలిటీ బీజేపీ ప్రధాన కార్యదర్శులు మహేష్, ప్రకాష్ ముదిరాజ్, సీనియర్ నాయకులు థాత్రిక లక్ష్మణ్ వంజరి, చెరుకొమ్ము శ్రీనివాస్ గౌడ్, మేడ్చల్ మున్సిపాలిటీ బీజేపీ ఉపాధ్యక్షులు సర్వేశ్వర రెడ్డి, మైసరి రాజు వంజరి, మేడ్చల్ మున్సిపాలిటీ బీజేపీ కార్యదర్శి విష్ణు గౌడ్, జిల్లా బీజేవైఎం నాయకులు బొజ్జ రాఘవ రెడ్డి, మేడ్చల్ మున్సిపాలిటీ బీజేవైఎం నాయకులు మహేష్, నాయకులు జకట బాబు రాజు, ఎన్.ఎస్. గౌడ్, పురుషోత్తం, బొజ్జ వంశీ, బాబు గౌడ్, రతన్ రాథోడ్ తదితరులు పాల్గొన్నారు.

# బెదిరింపులకు పాల్పడిన వ్యక్తి అరెస్ట్.


**జనం వాయిస్, రామగిరి, మే 22:** భూమి పట్ట చేస్తా అని మోసం చేసిన వ్యక్తి నీ అరెస్ట్ చేసినట్లు మంథని సీఐ బొల్లపల్లి రాజు గౌడ్ తెలిపారు. శుక్రవారం రామగిరి పోలీస్ స్టేషన్ లో నిందితున్ని అరెస్ట్ చేసి వివరాలు వెల్లడించారు. కరీంనగర్ కి చెందిన వావిలాల మహేందర్ రెడ్డి తన మామయ్య కు చెందిన భూమి దొంగతుర్తి గ్రామంలో ఉంది. ఇట్టి భూమిని వారసత్వంగా మహేందర్ రెడ్డి భార్య శైలజ కి పట్టా చేస్తా అని మంథని మండలం విలోచవరం గ్రామానికి చెందిన కౌటం రమేష్ నమ్మబలికాడు. అందుకు గాను 5 లక్షల రూపాయలు అవుతుందని తెలుపగా మొదట 2 లక్షలు, రెండవ విడతగా 1,75,000 రూపాయిలు చెల్లించారు. భూమి విషయంపై పలు మార్లు రమేష్ ను అడుగగా మరల 4 లక్షలు కావాలని అడిగాడు. మరల డబ్బులు ఎందుకు అడుగుతున్నారు అని అడిగితే ఇదే చివరి సారి అని తెలుపగా మరల 3 లక్షల 25 వేల రూపాయలు చెల్లించారు. భూమి విషయంపై అడిగితే నానా బూతులు తిడుతూ ఫోన్ కట్ చేస్తున్నాడు. నేను రాజపూర్ మా తమ్ముడి ఇంటికి వస్తున్న ఒక లక్ష రూపాయలు అప్పు కట్టాలి , తర్వాత నిన్ను కలుస్తాను అని రమేష్ కి మహేందర్ రెడ్డి తెలిపాడు. ఫిబ్రవరి 17 న ఉదయం 5.30 కి కలవచర్ల శివారులో నా బైక్ కి అడ్డం వచ్చి గొడవ పడి తిట్టి అతని వద్ద ఉన్న లక్ష రూపాయలు తీసుకొని వెళ్ళాడు. ఇట్టి విషయంపై రామగిరి పోలీస్ స్టేషన్ లో కేసు నమోదు చేయగా శుక్రవారం కౌటం రమేష్ ను అరెస్ట్ చేసి 50 వేల. రికవరీ, సెల్ ఫోన్ స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో రామగిరి ఎస్సై తాడవేని శ్రీనివాస్, పోలీస్ సిబ్బంది దుబాసి రమేష్ తదితరులు పాల్గొన్నారు.



# బేటీ బచావో బేటీ పడావో సందేశంతో మేడ్చల్ యువకుడి దేశవ్యాప్త బైక్ యాత్ర

**మేడ్చల్ మే 22 (జనం వాయిస్):**
బేటీ బచావో బేటీ పడావో నినాదంతో మేడ్చల్‌కు చెందిన యువకుడు డి. విష్ణువర్ధన్ దేశవ్యాప్త బైక్ యాత్రకు శ్రీకారం చుట్టారు. నాగప్ప మోటార్స్ సౌజన్యంతో అందించిన సుజుకి యాక్సిస్ 125 వాహనంపై ఈ యాత్రను ప్రారంభించారు. శుక్రవారం మేడ్చల్‌లో నిర్వహించిన కార్యక్రమంలో మేడ్చల్ సీఐ సత్యనారాయణ జెండా ఊపి యాత్రను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యువత దేశం కోసం, బాలికల విద్యాభివృద్ధి కోసం ఇలాంటి అవగాహన యాత్రలు నిర్వహించడం అభినందనీయమన్నారు. సమాజంలో బాలికల విద్య, భద్రత, సాధికారతపై చైతన్యం తీసుకురావడంలో యువత ముందుండాలని సూచించారు. యాత్ర స్పాన్సర్ నాగప్ప మాట్లాడుతూ మేడ్చల్ నుంచి సియాచిన్ వరకు, అక్కడి నుంచి కశ్మీర్ మీదుగా కన్యాకుమారి వరకు ఈ బైక్ యాత్ర కొనసాగనున్నట్లు తెలిపారు. మొత్తం 18 రోజుల పాటు సుమారు 7 వేల కిలోమీటర్ల దూరం ప్రయాణం చేయనున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్‌కు





చెందిన పలువురు యువకులతో పాటు వివిధ రాజకీయ పార్టీల నాయకులు నర్సింగ్గారావు గౌడ్, వెంకటేష్, రమణారెడ్డి తదితరులు పాల్గొని యువకుడిని అభినందించారు.

# ప్రజాపాలనతో సమగ్రాభివృద్ధి సాధ్యం

- నిర్మల్‌లో జిల్లా స్థాయి ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమం.
- 99 రోజుల కార్యాచరణతో ప్రభుత్వ సేవలకు వేగం.

**జనం వాయిస్, నిర్మల్, మే 22:**
ప్రజల భాగస్వామ్యంతో అమలు చేస్తున్న "ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక" ద్వారా రాష్ట్రంలో సమగ్రాభివృద్ధి సాధ్యమవుతుందని నిర్మల్ జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా పేర్కొన్నారు. శుక్రవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన జిల్లా స్థాయి కార్యక్రమంలో ఆయన ముఖ్యమంత్రి సందేశాన్ని చదివి వినిపించారు. జ్యోతి ప్రజ్వలన, తెలంగాణ రాష్ట్ర గీతంతో కార్యక్రమాన్ని ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వం చేపట్టిన 99 రోజుల కార్యాచరణ ప్రణాళిక ప్రజలకు పారదర్శక పరిపాలన అందించడమే లక్ష్యంగా కొనసాగుతోందన్నారు. గ్రామ స్థాయి నుంచి జిల్లా స్థాయి వరకు అధికారులు సమన్వయంతో పనిచేస్తూ సంక్షేమ పథకాలను ప్రజలకు చేరువ చేస్తున్నారని తెలిపారు. ప్రజల అవసరాలు, సమస్యలను గుర్తించి తక్షణ పరిష్కారాలు అందించేందుకు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామని పేర్కొన్నారు. ప్రజాపాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా పారిశుధ్యం, పెండింగ్ ఫైళ్ల క్లియరెన్స్, విద్య, వైద్యం, రహదారి భద్రతపై "అరైవ్ అలైవ్" కార్యక్రమాలు, రైతు వారోత్సవాలు విజయవంతంగా నిర్వహించినట్లు కలెక్టర్ వెల్లడించారు. ప్రభుత్వ శాఖలు సమన్వయంతో పనిచేస్తూ ప్రజలకు సేవలు వేగంగా అందించే దిశగా ముందుకు సాగుతున్నాయని చెప్పారు. గ్రామీణ ప్రాంతాల్లో మౌలిక వసతుల మెరుగుదల, విద్యార్థులకు విద్యా సదుపాయాలు, రైతులకు అవగాహన కార్యక్రమాలు, ఆరోగ్య సేవల విస్తరణపై ప్రత్యేక దృష్టి పెట్టామని తెలిపారు. వివిధ శాఖల అధికారులు తమ శాఖల పరిధిలో చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలు, భవిష్యత్ కార్యాచరణ ప్రణాళికలను కలెక్టర్‌కు



వివరించారు. జిల్లాలో ప్రజలకు అందుతున్న సేవలు, సంక్షేమ పథకాల అమలు, మౌలిక వసతుల అభివృద్ధి, పారిశుధ్య కార్యక్రమాల పురోగతిపై శాఖల వారీగా నివేదికలు సమర్పించారు. ప్రజలకు సేవలు మరింత చేరువ కావడానికి సాంకేతిక పరిజ్ఞానం వినియోగాన్ని కూడా పెంచుతున్నట్లు అధికారులు తెలిపారు. కార్యక్రమంలో భాగంగా శాఖల వారీగా ఏర్పాటు చేసిన స్టాళ్లు ఆకట్టుకున్నాయి. వ్యవసాయం, ఆరోగ్యం, విద్య, గ్రామీణాభివృద్ధి, మహిళా సంక్షేమం, పారిశుధ్యం తదితర రంగాలకు సంబంధించిన ప్రభుత్వ పథకాలపై ప్రజలకు అధికారులు వివరాలు అందించారు. పథకాల అమలు విధానం, అర్హతలు, లబ్ధిదారులకు అందుతున్న సేవలపై అవగాహన కల్పించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్లు బి. వెంకటేశ్వర్లు, కిషోర్ కుమార్, ఆర్డీఓ రత్నకళ్యాణి, ప్రజాప్రతినిధులు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు. జిల్లా అభివృద్ధిలో ప్రతి శాఖ కీలక పాత్ర పోషించాలని, ప్రజలకు వేగవంతమైన సేవలు అందేలా కృషి చేయాలని కలెక్టర్ సూచించారు.



# కార్పొరేట్ కళాశాలల్లో ప్రవేశానికి దరఖాస్తుల ఆహ్వానం.

## జిల్లా షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి అధికారి ఎం. రవీందర్.

**జనం వాయిస్, పెద్దపల్లి, మే 22:**
పెద్దపల్లి జిల్లా షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి శాఖ ద్వారా కార్పొరేట్ కళాశాలల్లో ప్రవేశం పొందేందుకు అర్హులైన విద్యార్థుల నుండి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు జిల్లా షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి అధికారి ఎం. రవీందర్ శుక్రవారం ప్రకటనలో తెలిపారు. మార్చి 2026 లో జరిగిన 10వ తరగతి పరీక్షల్లో 7.0 జి.పి.ఎ, అంతకంటే ఎక్కువ మార్కులు సాధించిన గ్రామీణ ప్రాంతానికి చెందిన ఎస్.సి, ఎస్.టి, బి.సి, మైనారిటీ విద్యార్థిని, విద్యార్థులు దీనికి అర్హులని, విద్యార్థులు మే 22 నుండి జూన్ 05 లోపు www.telanganaepass.cgg.gov.in వెబ్ సైట్ ద్వారా ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. ప్రభుత్వ, ప్రభుత్వ ఎయిడెడ్, ఆశ్రమ, ప్రభుత్వ వసతి గృహాలు, ప్రభుత్వ గురుకుల పాఠశాలలు, కే.జి.బి.వి పాఠశాలలు, నవోదయ,కేంద్రీయ విద్యాలయాల్లో చదివిన విద్యార్థులు మాత్రమే ఈ ప్రవేశానికి అర్హులు,విద్యార్థులు తప్పనిసరిగా గత ఐదు సంవత్సరాల స్టడీ సర్టిఫికేట్లను అప్‌లోడ్ చేయాల్సి ఉంటుందని, బెస్ట్ అవైలబుల్ స్కూల్ పథకం క్రింద చదివిన వారు, సీబీఎస్ఈ, కేంద్రీయ,నవోదయ విద్యాలయాల్లో చదివిన విద్యార్థులు తమ ఎస్.ఎస్.సి వివరాలను పెద్దపల్లి సమీకృత జిల్లా కలెక్టరేట్ కార్యాలయం మొదటి అంతస్తులో గల రూమ్ నెం. 232 లోని షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి శాఖ కార్యాలయంలో సంప్రదించి, ఆ వివరాలను ఈ-పాస్ వెబ్‌సైట్‌లో నమోదు చేసుకోవాలని,

**దరఖాస్తుకు కావలసిన ధృవీకరణ పత్రాలు**
10వ తరగతి ధృవీకరణ పత్రం. మీ సేవా ద్వారా పొందిన కుల ధృవీకరణ పత్రం. మీ సేవా ద్వారా పొందిన ఆదాయ ధృవీకరణ పత్రం,వసతి గృహ విద్యార్థి అయితే సంబంధిత సంక్షేమ అధికారి ధృవీకరణ పత్రం,ఆధార్ కార్డు.
విద్యార్థి బ్యాంక్ పాస్ బుక్, ఫిజికల్లీ ఛాలెంజ్డ్ సర్టిఫికేట్ (వర్తించే వారికి మాత్రమే),ఇతర పూర్తి వివరాల కొరకు కార్యాలయ పని దినములలో పెద్దపల్లి కలెక్టరేట్ లోని మొదటి అంతస్తు, రూమ్ నెం. 232 లోని జిల్లా షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి శాఖ అధికారి కార్యాలయాన్ని సంప్రదించవచ్చని ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

